క్లుప్తంగా

జగనన్న మళ్లీ సీఎం కావాలి



ప్రచారం చేస్తున్న నాయకులు

పోరుమామిళ్ల: ముఖ్యమంత్రి జగనన్న మళ్లీ సీఎం కావాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి, ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కల్యాణచక్రవర్తి, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్ ఆకాంక్షించారు. సోమవారం సాయంత్రం కొండుగారిపల్లెలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని, ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తు చూపిస్తూ ఎమ్మెల్యేగా డాక్టర్ సుధ, ఎంపీగా అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రచారంలో వైస్ ఎంపీపీ రాజశేఖర్, సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, కల్లూరి రమణారెడ్డి, జనార్దన రెడ్డి, ఎంపీటీసీ ఓబులపతి, మానవ హక్కుల రాష్ట్ర నేత గంగన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణరెడ్డి, యువనేత గిరిప్రజీత్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, మురళి పాల్గొన్నారు.

సంచర్లలో ఎన్నికల ప్రచారం

మండలంలోని సంచర్ల పంచాయతీలో సోమవారం పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి , వైస్ ఎంపీపీ చెన్ను రాజశేఖర్, సర్పంచ్ రోశయ్యతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని, ఎమ్మెల్యేగా డాక్టర్ సుధ, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. నాయకులు గంగయ్య, కొండారెడ్డి, జయరాంరెడ్డి పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

గోపవరం: త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బ్రాహ్మణపల్లె సర్పంచ్ కలువాయి లక్ష్మిదేవి, జేసీఎస్ కన్వీనర్ పుల్లయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు రమణారెడ్డి, గోవిందరెడ్డిలు ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం బ్రాహ్మణపల్లె సచివాలయ పరిధిలో వలంటీర్ల ద్వారా ఆయా కుటుంబాలకు సంబంధించి ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ పథకాలు, వాటి వివరాలతో వచ్చిన సీఎం సందేశాన్ని కుటుంబాలకు అందజేసి మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. గత ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చారని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేసిన విషయాన్ని వారు గుర్తు చేశారు.

ప్రత్యేక బస్సులతో రూ.7 లక్షల ఆదాయం

మైదుకూరు: మహాశివరాత్రి సందర్భంగా మైదుకూరు డిపోకు రూ.7లక్షలకుపైగా ఆదాయం వచ్చినట్లు డిపో మేనేజర్ కె.శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. డిపో నుంచి లంకమలకు 12 బస్సులు, బ్రహ్మంగారిమఠానికి 14 బస్సులు, జ్యోతి క్షేత్రానికి 6, అల్లాడుపల్లె క్షేత్రానికి 11 బస్సులను నడిపినట్లు వివరించారు.

ఘనంగా అంకాలమ్మ బ్రహ్మోత్సవాలు

బి.కోడూరు: మండలంలోని మున్నెల్లి గ్రామ సమీపాన సగిలేరు ఒడ్డున వెలసిన మహంకాళి (అంకాలమ్మ) అమ్మవారి బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు అమ్మవారికి అభిషేకం, ఆకుపూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకమైన పూలు, పూలమాలలతో సుందరంగా అలంకరించారు. ప్రత్యేక అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ఆలయ కమిటీ సభ్యులు పట్టువస్త్రాలను సమర్పించి అఖండ దీపాన్ని వెలిగించారు. ఈ దీపం బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు వెలుగుతూనే ఉంటుంది.

సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువ నిర్మాణానికి భూమి పూజ

ప్రొద్దుటూరు : మండలంలోని కల్లూరు గ్రామంలో సోమవారం సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువ నిర్మాణానికి భూమి పూజ చేశారు. జెడ్పీ డీఎంఎఫ్ నిధులు రూ.20 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువలను నిర్మిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉప మండల అధ్యక్షురాలు రెడ్డమ్మ, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, ఇన్‌చార్జి సర్పంచ్ నరేంద్రరెడ్డి, సుబ్రహ్మణ్యం, ఆదిశేషారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మల్లెంకొండేశ్వరస్వామి ఆదాయం రూ.10 లక్షలు

గోపవరం: మహాశివరాత్రి సందర్భంగా మల్లెంకొండేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.10 లక్షలపైనే వచ్చినట్లు బద్వేలు దేవదాయశాఖ ఈఓ శివయ్య తెలిపారు. సోమవారం బద్వేలు పట్టణంలోని శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పర్యవేక్షణాధికారి జనార్దన్ ఆధ్వర్యంలో మల్లెంకొండేశ్వరస్వామి, లంకమల ఆలయాలకు సంబంధించిన హుండీ ఆదాయాన్ని లెక్కించినట్లు ఆయన తెలిపారు. మల్లెంకొండేశ్వరస్వామి ఆలయానికి సంబంధించి రూ.10,05,428 హుండీ ద్వారా రాగా, శివపార్వతుల కల్యాణానికి సంబంధించి చదివింపుల రూపంలో రూ.2.28,851లు వచ్చిందని తెలిపారు. అలాగే 815 గ్రాముల వెండి, 5 గ్రాములు బంగారు వచ్చినట్లు తెలిపారు. లంకమల ఆలయానికి సంబంధించి రూ.1,44,849 హుండీ ద్వారా వచ్చినట్లు పేర్కొన్నారు. లంకమల, మల్లెంకొండేశ్వరస్వామి పాలకమండలి చైర్మన్లు ఎస్.శంకర్‌రెడ్డి, రెడ్డిపల్లి గోవిందరెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రమణారెడ్డి హుండీల లెక్కింపులో పాల్గొన్నారు.

సాయం చేయడం మంచి లక్షణం

- రూ.కోటితో ఇమాం, మౌజన్లకు ఇళ్లు నిర్మిస్తున్నా
- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



రాచమల్లు శివప్రసాదరెడ్డిని ఘనంగా సన్మానిస్తున్న ముస్లిం నాయకులు

ప్రొద్దుటూరు: అల్లా రాజ్యంలో నివాసం కోసమే.. ఫేస్ ఇమాంలు, మౌజన్ల నివాసాలను కోటి రూపాయలతో నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాల్‌లో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్‌మిల్లు ఖాజా, ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2007లో అప్పటి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆధ్వర్యంలో సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 62 మంది ఇమాం, మౌజన్లకు ఇంటి పట్టాలు మంజూరు చేశారన్నారు. అప్పటి నుంచి వారి ఇళ్ల సమస్యను ఎవరు పట్టించుకోలేదని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తాను సమస్యను గుర్తించి వారితో పాటు మొత్తం 100 మందికి ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ద్వారా రూ.1.80 లక్షలతో పాటు తన సొంత నిధులు రూ.లక్ష అందించి ఇళ్లను నిర్మిస్తానని తెలిపారు. ఇది తన అదృష్టంగా భావిస్తున్నాని వ్యాఖ్యానించారు. అల్లా ఆదేశానుసారం నిత్యం అల్లాను ప్రార్థించే మౌజన్లకు ఒక మందిరం ఏర్పాటు చేసేందుకు సాయం చేస్తానని తెలిపారు. సాయం చేయడం ఎంత మంచి లక్షణం , సాయం చేసిన వారికి కృతజ్ఞతలు చెప్పుకోవడం అంతకన్నా మంచి లక్షణం అని అన్నారు.

ముస్లిం సమాజానికి కృతజ్ఞతలు

అసూయ, ద్వేషాలతో టీడీపీ మైనారిటీ నాయకులు వ్యవహరిస్తున్నారని, అల్లా దగ్గర సమాధానం చెప్పుకోవాల్సిన అవసరం ఉంటుందని హెచ్చరించారు. తాను చేసింది గోరంత సాయం అయినా తనపై కొండంత అభిమానాన్ని చూపించిన ముస్లిం సమాజానికి కృతజ్ఞతలు తెలిపారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గ ముస్లిం సోదరులు, సోదరీమణులకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా మాట్లాడుతూ ముస్లిం సమాజానికి మేలు చేసిన వ్యక్తికి కృతజ్ఞత భావం తెలుపుకోవడం తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు. ముస్లిం సమాజానికి ఎవరు మేలు చేసిన తాము స్వాగతిస్తామని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ముస్లిం సమాజానికి తోడుగా ఉండి మేలు చేసిన నాయకుడికి ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముస్లింలు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. అంజుమన్ కమిటీ అధ్యక్షుడు బాషా, నన్నేసాహెబ్, నూరి, ఫరీద్ బాషా, హిదాయత్, ఖాజా పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయంపై విశ్వాసం పెరిగింది

ప్రొద్దుటూరు మున్సిపాలిటీల్లోని వార్డులోని నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి వైఎస్సార్‌సీపీ విజయవంపై విశ్వాసం మరింత పెరిగిందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. సోమవారం మున్సిపాలిటీలోని 34వ వార్డులో పోసా భాస్కర్, వృట్టి నాగశయనం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, రాచమల్లు రాఘవేంద్రారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డిని, ఎంపీగా వైఎస్ అవినాష్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పాలనలో మంచి జరిగి ఉంటేనే ఆదరించాలని తెలిపారు. మున్సిపల్ నిధుల ద్వారా రూ.1.40 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీదేవి, ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీరాణి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి నరసింహారెడ్డి, ఆర్‌సీపీఏ మెంబర్ నాగశేషారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాతకోట బలరామిరెడ్డి, నరసింహారావు, షేక్ అక్రమ్, షేక్ ఖాజా, కళావతి పాల్గొన్నారు.

సుందర పట్టణంగా తీర్చిదిద్దుతాం

- ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ



సెంట్రల్ లైటింగ్ సిస్టంను ప్రారంభిస్తున్న డీసీ గోవిందరెడ్డి, డాక్టర్ సుధ

బద్వేలు అర్బన్: బద్వేలు మున్సిపాలిటీని సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. బద్వేలు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కేటాయించిన రూ.3 కోట్ల నిధులలో.. రూ.కోటితో సిద్దవటం రోడ్డులో, నెల్లూరు రోడ్డులో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను సోమవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే బద్వేలు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మంజూరు చేసిన రూ.130 కోట్ల నిధులలో సుమారు రూ.50 కోట్ల మేర పనులు పూర్తయ్యాయని, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నుంచి మంజూరు చేసిన రూ.కోటి నిధులతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌తో పట్టణం సుందరంగా రూపుదిద్దుకుందని తెలిపారు. బద్వేలు వాసి అయిన కుడా చైర్మన్ గురుమోహన్ పట్టణాభివృద్ధికి కృషి చేయడం గొప్ప విషయమని ఈ సందర్భంగా ఆయనను అభినందించారు. కుడా చైర్మన్ గురుమోహన్, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, నగర కార్పొరేషన్ చైర్‌పర్సన్ రమణమ్మ, ఆయా కార్పొరేషన్ల డైరెక్టర్లు సుందర్‌రామిరెడ్డి, కేశవరెడ్డి, వైవీయూ పాలక మండలి సభ్యులు కె.సి.సుబ్బారావు, మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు గోపాలస్వామి, ఆర్.వి.సాయికృష్ణ, జెడ్పీటీసీ పోలిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, నియోజవర్గ అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇన్‌చార్జిలతో పాటు కుడా ఈఈ శ్రీనివాసులు, డీఈ శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ ఎం.కృష్ణ, డీఈ సుమన్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించండి

అట్లూరు: అభివృద్ధి చేశాం.. మరోసారి ఆశీర్వదించాలని డీసీ గోవిందరెడ్డి, డాక్టర్ సుధ కోరారు. మండల పరిధిలోని కొండూరు సచివాలయ పరిధిలోని కొత్తకోటపాడు, ఎస్టీ కాలనీ, ఎస్సీకాలనీలో దున్నూతల రాజారెడ్డి, బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే పరమావధిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో పనిచేశామని తెలిపారు. అంతకుముందు కడప–బద్వేలు ప్రధాన రహదారి నుంచి కొండూరు మీదుగా మహమ్మద్‌బాయిపల్లి, చౌటపల్లి, కుంభగిరి, చిన్నకామసముద్రం గ్రామం వరకు రూ.2.9 కోట్లతో 7.5 కిలోమీటర్ల తారురోడ్డుకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గ పరిశీలకులు నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి, బద్వేలు మార్కెట్‌యార్డు మాజీ ఉపాధ్యక్షుడు రమణారెడ్డి, డీఎల్‌డీఏ చైర్మన్ రొండా మాధవరెడ్డి, మండల కన్వీనరు ముడమాల ప్రభాకర్‌రెడ్డి, అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లికార్జునరెడ్డి, మినరల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ డైరెక్టర్ భాలమునిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ మల్లికార్జునరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీటీసీ గంగయ్య, సర్పంచు గంగమ్మ, రెడ్డిపల్లి సర్పంచు నాగం నరసారెడ్డి, బద్వేలు మార్కెట్‌యార్డు డైరెక్టరు మాల్లారెడ్డి, మండల నాయకులు బోవిళ్ల చిన్నసూరారెడ్డి, బ్రహ్మరెడ్డి, తిరుపాల్‌రెడ్డి, కమలకూరు మాజీ సర్పంచు సుబ్రమణ్యం శాస్త్రి పాల్గొన్నారు.

టీడీపీ మోసపూరిత హామీలు నమ్మొద్దు



ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బద్వేలు అర్బన్: టీడీపీ నాయకుల మోసపూరిత హామీలు నమ్మవద్దని సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్ జి.సుందర్‌రామిరెడ్డి, నగర కార్పొరేషన్ చైర్‌పర్సన్ రమణమ్మ సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులోని ఆంజనేయనగర్–1, 2, 3 వీధులలో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరిస్తూ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలందరికి సంక్షేమ పథకాలు అందాలంటే తిరిగి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలవాలని అన్నారు. కార్యక్రమంలో వైవీయూ పాలకమండలి సభ్యులు కె.సి.సుబ్బారావు, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారు శీనయ్య, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, కౌన్సిలర్లు చెవుల వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రావు, సాంబశివారెడ్డి, రజనీకాంత్, చెంచయ్య, గుబ్బా వెంకటసుబ్బయ్య, నరసింహ పాల్గొన్నారు.

పేదలకు విలువైన స్థిరాస్తి అందించిన ఘనత జగనన్నదే

జగనన్న కాలనీల్లో ఇంటి పట్టాలు పొందిన లబ్ధిదారులకు పైసా ఖర్చు లేకుండా రిజిస్ట్రేషన్ చేసి సర్వహక్కులు కల్పించి విలువైన స్థిరాస్తిని అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి, నగర కార్పొరేషన్ చైర్‌పర్సన్ గానుగపెంట రమణమ్మలు పేర్కొన్నారు. 21వ వార్డులో 298 మంది లబ్ధిదారులకు, 6వ వార్డులో 125 మంది లబ్ధిదారులకు సోమవారం ఆయా వార్డుల్లో వేర్వేరుగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ఈ పత్రాల ద్వారా బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి రుణాలు పొందవచ్చని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారుశీనయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, వార్డు కౌన్సిలర్లు ఓబుల్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, పల్లెసుబ్బారెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను మరోసారి ఆశీర్వదించండి

చాపాడు: అన్ని వర్గాలకు మేలు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి గెలిపించాలని జేసీఎస్ నియోజకవర్గ కన్వీనర్ చంద్ర ఓబుళరెడ్డి కోరారు. చాపాడు మండల పరిధిలోని సీతారామాపురం గ్రామంలో సోమవారం సాయంత్రం బూత్ కమిటీ సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబుళరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించారని కొనియాడారు. ప్రతి కుటుంబానికి మేలు జరిగిందని, త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా శెట్టిపల్లె రఘురామిరెడ్డి, ఎంపీ అభ్యర్థిగా వైఎస్ అవినాష్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సీబీఐటీ విద్యార్థుల ప్రతిభ

చాపాడు : ఇటీవల విడుదలైన జేఎన్‌టీయూఏ నాలుగో సంవత్సరం పరీక్షా ఫలితాల్లో స్థానిక చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ఈఈఈ విభాగంలో శ్రీవల్లి, సుస్మిత, సాయిదీపిక, రాగసుధ 86 శాతం, సీఎస్ఈ విభాగంలో పద్మావతి 84 శాతం, శ్వేత 83.87, మాలిక్ బాషా 80.87, ఈసీఈ విభాగంలో దివ్యాంజలి 83.50, వెంకట సుబ్బమ్మ 85.75, సివిల్ విభాగంలో దవనీశ్వర్ 81.87, సూర్యనారాయణ 81.75, రేవంత్ 79 శాతంతో ఉత్తమ ఫలితాలు సాధించారని వివరించారు.

సచివాలయ సేవలు సద్వినియోగం చేసుకోండి

రాజుపాళెం : గ్రామస్తులంతా సచివాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణరెడ్డి సూచించారు. మండలంలోని వెలవలి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న సీఎం అయ్యాక గ్రామంలోనే అన్ని రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. సర్పంచ్‌లు మహబూబ్‌బాషా, ఉమామహేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు అజంనీకుమారి, వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు రాచమల్లు రాఘవేంద్రారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ శేఖర్ రెడ్డి, ఎంపీడీఓ వెంకటరెడ్డి, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసులు, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ దొంతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, ముదిరెడ్డి సాంబశివారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజారాం రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు శివనాగిరెడ్డి పాల్గొన్నారు.

మహిళలకు చేయూతనివ్వడమే జగన్ లక్ష్యం

- ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఏకైక నేత సీఎం జగన్
- ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్



మహిళలకు మెగా చెక్కును అందజేస్తున్న రఘురామిరెడ్డి, రమేష్‌యాదవ్

మైదుకూరు: మహిళలకు ఆర్థిక చేయూతనివ్వడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి తెలిపారు. మైదుకూరులో సోమవారం డాక్టర్ వైఎస్సార్ చేయూత పథకం ద్వారా మహిళలకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళలకు, రైతులకు, నిరుద్యోగులకు ఎన్నో హామీలిచ్చి వారిని మోసం చేశారని విమర్శించారు. సీఎం వైఎస్ జగన్ అడగకుండానే ఎంతో మేలు చేసిన నేత అని కొనియాడారు. కరోనా కష్టకాలంలో కూడా మహిళలకు చేయూత పథకం ద్వారా ఆర్థిక సాయం అందించిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. చేయూత పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు చెందిన 45 నుంచి 60 ఏళ్ల వయసున్న మహిళలకు ఏడాదికి రూ.18,750 చొప్పున నాలుగేళ్ల రూ.75వేలు ఆర్థిక సాయం అందించారన్నారు. నియోజకవర్గంలో అమ్మ ఒడి కింద 30,130 తల్లుల ఖాతాల్లో ఏటా రూ.130 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు.

ఇచ్చిన హామీ నిలబెట్టుకునే సీఎం

ఇచ్చిన హామీని నిలబెట్టుకునే ఏకైక నేత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ కొనియాడారు. సామాన్యమైన వ్యక్తులను కూడా అధికారంలోకి కూర్చోబెట్టే అసాధారణ నాయకుడు అని ప్రశంసించారు. అర్హులైన వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు నెలకు రూ.3 వేలు పింఛన్ తెల్లవారుజామున ఇంటి వద్దకు అందిస్తున్న నాయకుడు దేశంలో సీఎం వైఎస్ జగన్ అని తెలిపారు.

సీఎం చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి మహిళలు క్షీరాభిషేకం చేశారు. అనంతరం మండలాల వారిగా చేయూత కింద మహిళలకు మంజూరైన ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, నియోజకవర్గంలోని జెడ్పీటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

డిగ్రీ ఫలితాల్లో యూనివర్సిటీ స్థాయిలో ర్యాంకులు సాధించిన మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులను రఘురామిరెడ్డి అభినందించారు. ఉన్నతమైన ఆశయంతో చదవాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.నారాయణరెడ్డిని అభినందించారు.

వెల్లాల ఆలయాల అభివృద్ధికి కృషి



ప్రమాణస్వీకారం చేస్తున్న జగదీశ్వరరెడ్డి, కమిటీ సభ్యులు

రాజుపాళెం: మండలంలో వెల్లాల పుణ్యక్షేత్రంలోని శ్రీచెన్నకేశవ, సంజీవరాయ, భీమలింగేశ్వరస్వాముల ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని వెల్లాల ఆలయ కమిటీ చైర్మన్ బుక్కసముద్రం జగదీశ్వరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం వెల్లాల ఆలయాల చైర్మన్‌గా జగదీశ్వరరెడ్డితో పాటు పదిమంది ఆలయ కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వరరెడ్డి మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధితో పాటు ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఆలయ చైర్మన్‌గా జగదీశ్వరరెడ్డితో పాటు కమిటీ సభ్యులుగా బీరం వెంకటరామిరెడ్డి (కుమ్మరపల్లె), నల్లదిమ్ము సౌజన్యలక్ష్మి (కుమ్మరపల్లె), జీరెడ్డి సువజ్ర (గోపాయపల్లె), నాగేళ్ల ఆనందుడు, దగ్గుపాటి రమాదేవి, మంగళి సుబ్బలక్షుమ్మ, కొర్రపాటి దాసమ్మ, పెద్దరామిగాళ్ల రాములమ్మ (పర్లపాడు)తో ఆలయ ఇన్‌స్పెక్టరఆర్ఆర్ నరసింహాసింగ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆలయ చైర్మన్ జగదీశ్వరరెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు జీరెడ్డి అంజనీకుమారి, వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు రాచమల్లు రాఘవేంద్రారెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పట్టాభి సీతారామిరెడ్డి, రాజుపాళెం సింగిల్ విండో చైర్మన్ చెమికెల బాలనాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్‌పీసీపీ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, ఉప ఎంపీపీ నారాయణ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజారాం రెడ్డి, జయచంద్రారెడ్డి, భాస్కర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ఆలయ ఈఓ బీవీ నరసయ్య, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యురాలు బుక్క సముద్రం ప్రవల్లిక, ఆయా గ్రామాల్లోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జార్జి కారొనేషన్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



జార్జి కారొనేషన్ క్లబ్‌కు ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

ప్రొద్దుటూరు క్రైం: ప్రొద్దుటూరులోని జార్జి కారొనేషన్ క్లబ్‌కు నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి గురజాల సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికైన సభ్యులు ఆదివారం సాయంత్రం క్లబ్ ఆవరణలో ప్రమాణ స్వీకారం చేశారు. ఉపాధ్యక్షుడిగా చవ్వా రవీంద్రనాథరెడ్డి, కార్యదర్శిగా ఎ పురుషోత్తంరెడ్డి, సహాయ కార్యదర్శిగా బీరం ఈశ్వరరెడ్డితో పాటు కార్యవర్గ సభ్యులుగా రాజామనోహర్, లక్ష్మినారాయణరెడ్డి, కె చంద్రమోహన్‌రెడ్డి, ఆకేపాటి శంకర్‌రెడ్డి, నారాయణ, రవిచంద్రారెడ్డి, హరిహరప్రసాద్‌రావు, ముడిమేల కొండారెడ్డి, సుమేసుల శంకర్‌రావు ఎన్నికయ్యారు.

రిటైర్డ్ ఎస్ఐ శంకర్‌రావుకు సన్మానం

జార్జి కారొనేషన్ కమిటి ఎన్నికల్లో ఈసీ మెంబర్‌గా విజయం సాధించిన రిటైర్డ్ ఎస్ఐ శంకర్‌రావును పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సబ్ ట్రెజరీ అధికారి తిరుపతి స్వామి, అసోసియేషన్ ప్రెసిడెంట్ వై చెన్నారెడ్డి, సభ్యులు వెంకటయ్యయాదవ్, దొడ్ల లక్ష్మన్న, సత్యం, దస్తగిరిరెడ్డి, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

జాతీయ సదస్సు బ్రౌచర్స్ ఆవిష్కరణ

పోరుమామిళ్ల: పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 15, 16న నిర్వహిస్తున్న జాతీయ సదస్సు బ్రౌచర్స్‌ను సోమవారం ఆవిష్కరించారు. పోరుమామిళ్ల కళాశాల భౌతికశాస్త్ర విభాగం, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వెంకటరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నరేష్ తెలిపారు. బ్రౌచర్స్ విడుదలలో అధ్యాపకులు ప్రకాష్‌రావు, సులోచన, వెంకటరావు, శ్రీధర్‌మూర్తి, ఈశ్వరయ్య, పీరయ్య, నరసింహారెడ్డి, నగేష్ పాల్గొన్నారు.

బాండ్లు బయటపెట్టే వరకు ఎన్నికలు వద్దు

ప్రొద్దుటూరు: ఎస్‌బీఐ ఎన్నికల బాండ్లు బయటపెట్టే వరకు 2024 సార్వత్రిక ఎన్నికలు జరపవద్దని సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక టీబీ రోడ్డులోని ఎస్‌బీఐ వద్ద ధర్నా నిర్వహించారు. సీపీఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ అవినీతికి పాల్పడి ఎన్నికల బాండ్ల రూపంలో వచ్చిన డబ్బుతో ఎన్నికలను శాసించాలని అనుకుంటున్నారన్నారు. సుప్రీంకోర్టు మార్చి 6 లోపు ఎన్నికల బాండ్ల వివరాలను తెలపాలని ఎస్‌బీఐని ఆదేశిస్తే జూన్ వరకు గడువు కావాలని కోరడం సరి కాదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు చెన్నారెడ్డి, మధు, కిరణ్, బాలసుబ్బయ్య, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ముంతాజ్ బేగం, రాములమ్మ, లక్ష్మీదేవి, మల్లికాబాను పాల్గొన్నారు.

పోరుమామిళ్ల : ఎన్నికల బాండ్ల వివరాలు బయటపెట్టేంతవరకు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయవద్దని సీపీఎం మండల కార్యదర్శి భైరవ ప్రసాద్ కోరారు. సోమవారం సీపీయం ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ వద్ద నిరసన తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎన్నికల బాండ్లు, వివరాలు బయటపెట్టాలన్నారు. జూన్ 30 వరకు గడువు కావాలని ఎస్‌బీఐ కోరడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు చిన్నయ్య, రవి, రత్నం, ఓబులమ్మ, బీబి, లూర్దుమేరి పాల్గొన్నారు.


సీతారాముల కల్యాణం.. కమనీయం



కల్యాణోత్సవంలో సీతారాములు

ప్రొద్దుటూరు కల్చరల్: స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో గండ్లూరి వీరప్రతాప్‌రెడ్డి, లక్ష్మీదేవి ఆధ్వర్యంలో సోమవారం సీతారాముల కల్యాణోత్సవాన్ని, సుందరకాండ సప్తాహ పారాయణంలో భాగంగా కమనీయంగా నిర్వహించారు. అగస్త్యేశ్వరస్వామి, రాజరాజేశ్వరిదేవి అమ్మవారి మూలవిరాట్‌లకు విశేష అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి కాలక్షేప మండపంలోని కల్యాణ వేదికపై ఆశీనులు చేశారు. సుముహూర్తంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య, ముత్యాల తలంబ్రాలతో మంగళ వాయిద్యాల మధ్య అత్యంత వైభవంగా కల్యాణం నిర్వహించారు. గణపతి, నవగ్రహ, సీతారామ, శాంతి హోమాలను లోకకల్యాణార్థం నిర్వహించి హోమ, పూజాద్రవ్యాలను పూర్ణాహుతిగా సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, గండ్లూరి వీరప్రతాప్‌రెడ్డి కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. అలాగే సాయంత్రం పోలాప్రగడ శ్రీనివాస్ స్వామీజీ సుందరకాండ సప్తాహ పారాయణం జరిగింది.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి

బద్వేలు అర్బన్: వేసవి కాలంలో పట్టణంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయ సభాభవనంలో సోమవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రహ్మంసాగర్ రిజర్వాయర్‌లో నీటి మట్టం తగ్గిన నేపథ్యంలో వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీలోని చేతిబోర్లకు మరమ్మతులు చేయించి.. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఇందుకోసం రూ.15 లక్షలు సాధారణ నిధుల నుంచి ఖర్చు చేయాలని సూచించారు. అనంతరం ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యలను కౌన్సిలర్లు సమావేశం దృష్టికి తీసుకురాగా తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అజెండాలోని అంశాలపై చర్చించి ఏకగ్రీవంగా తీర్మానించారు. సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆర్.వి.సాయికృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఎం.కృష్ణ, డీఈ సుమన్‌రెడ్డి, ఏఈలు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు

ప్రొద్దుటూరు కల్చరల్: ముస్లింల పవిత్ర మాసం రంజాన్ మంగళవారం నుంచి ప్రారంభం కానుంది. ముస్లింలు కఠిన నియమాలతో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేయనున్నారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా పట్టణంలోని మక్కా మసీదు, జామియా మసీదు, పాతబస్టాండ్‌లో మదీనా మసీదు, తదితర అన్ని మసీదు కమిటీల వారు మసీదులను శుభ్రం చేయడంతో పాటు విద్యుత్ దీపాలతో అలంకరించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

పోరుమామిళ్ల: మండలంలోని ముసల్‌రెడ్డిపల్లెకు చెందిన షేక్ అల్లాబకషుకు రూ.23 వేలు, దాసరిపల్లెకు చెందిన తులసి మాధవికి రూ.14 వేలు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వచ్చిన చెక్కులను సోమవారం పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి అందజేశారు. వైస్ ఎంపీపీ రాజశేఖర్, మాజీ సర్పంచ్ డాక్టర్ మాబు పాల్గొన్నారు.